100 సంవత్సరాల విజయదశమి ఉత్సవాలు

గుమ్మడిదల సెప్టెంబరు 28 ప్రభాతవార్త :రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 శతాబ్ది ఉత్సవాలు ప్రారంభం అవుతున్న సందర్భంగా ఆదివారం రోజున స్థానిక ఏఎస్ విద్యవిహార్ పాఠశాలలో విజయదశమి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమమానికి శ్రీబొల్లి నర్సింలు, ప్రధాన వక్తగా విచ్చేసి దేశ సేవ, హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఆర్ఎస్ఎస్‌గత 100 సంవత్సరాలు గా పనిచేస్తుంది అని అన్నారు. ముఖ్యఅతిథిగా సరెడ్డి బాల కృష్ణ రెడ్డి పాల్గొన్నారు. దేవాలయ కమిటీ ఛైర్మెన్ మద్దులబాలరెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు అమ్మన్నగారి సదానందం రెడ్డి, వర్తక సంఘం అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ, మాజీసర్పంచ్ఇందులసురేందర్ రెడ్డి,పాఠశాలకరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి,ఆర్ఎస్ఎస్ గుమ్మడిదల శాఖ కార్యవాహ బూరోజు వెంకటేష్, స్వయం సేవకులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో యువత అవినీతిపై ఉద్యమించాలి

సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి:భగత్ సింగ్ స్ఫూర్తితో యువత అవినీతిపై ఉద్యమించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఆదివారం భగత్‌సింగ్ 118వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విప్లవ వీర కిశోరం,భారత స్వాతంత్ర్య సమర యోధుడు షాహీద్ భగత్‌సింగ్ పోరాటపటిమ స్ఫూర్తిగా నేటి విద్యార్థులు, యువకులు పాలక ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలన్నారు. దేశ స్వాతంత్ర్య కోసం పోరాటం చేసి ఉరికంబన్ని నవ్వుతూ ముద్దాడి ప్రాణత్యాగం చేసిన గొప్ప విప్లవకారుడని తెలిపారు.. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జేరిపోతుల జనార్దన్, నాయకులు గజభీంకర్ బన్సీలాల్, కర్నాల చంద్రం, వేల్పుల ప్రసన్నకుమార్, మిట్టపల్లి సుధాకర్,రామగళ్ల నరేష్, కొమ్ము కనకరాజు, పరుశరాం, బాబు, మహేష్, రాజు,స్వామి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోంది

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు : మీసం మహేందర్‌యాదవ్

చిన్నకోడూరు, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందని మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్‌యాదవ్ అన్నారు. మండల పరిధిలోని రామంచలో కాంగ్రెస్ కార్యకర్త పెరిమి సాయిలు భార్య మల్లవ్వ ఇటీవల అనారోగ్యంతో మరణించగాఆదివారం బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబానికి 50 కిలలో బియ్యం అందజేసి మాట్లాడారు. ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబాన్ని ఆదుకోనేలా కృషి చేస్తానని తెలిపారు. ఆయన వెంట పార్టీ నాయకులు కొమ్ము ప్రశాంత్, కొమ్ము ఎల్లయ్య, నారాయణరావుపేట నర్సింలు, కొమ్ము రాజు, బోగి కనకయ్య, పెరిమి భూమయ్య, పెరిమి అంజయ్య, ముంద్రాతి యాదయ్య, తుడుం మల్లయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు దూది ఎల్లారెడ్డి, ఎడ్ల రాజవర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

సీనియర్ నాయకులు, ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

దేవి శరన్నవరాత్రి సందర్భంగా నిర్వహించిన చండీ హోమంలో మాజీ సర్పంచ్ అంతిరెడ్డిగారి ధరణి అంతిరెడ్డి

పటాన్‌చెరు:సెప్టెంబరు28,ప్రభాతవార్త,పటాన్ చెరు మండలం రామేశ్వరంబండ గ్రామంలో సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ అంతిరెడ్డిగారి ధరణి అంతిరెడ్డి ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం ఏడవ రోజు శ్రీ దుర్గా మాత, శ్రీ మహాచండీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. మాజీ సర్పంచ్ అంతిరెడ్డిగారి ధరణి అంతిరెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారి మండపం వద్ద గ్రామస్తులతో కలిసి చండీ హోమం నిర్వహించారు. అదేవిధంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంతిరెడ్డిగారి ధరణి అంతిరెడ్డి మాట్లాడుతూ... విజయదశమి పండగను పురస్కరించుకొని శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రోజువారీగా శ్రీ దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపడుతున్నమని తెలిపారు. ప్రతిరోజు గ్రామంలో అమ్మవారి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. అమ్మవారి దయతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామేశ్వరంబండ ఉప సర్పంచ్ నాగేష్, ఆంజనేయులు, జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శివశంకర్, లక్ష్మారెడ్డి, పాండు, దానయ్య, రమేష్, సురేష్, చంద్రశేఖర్ రెడ్డి, అంతిరెడ్డిగారి చంద్రశేఖర్ రెడ్డి, అంతిరెడ్డిగారి జీవన్ రెడ్డి, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులకు ప్రథమ ప్రాధాన్యం

ముత్తంగి విజేత కాలనీలో కోటి 30 లక్షల రూపాయలతో నూతన సీసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన :పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు :సెప్టెంబరు 28,ప్రభాత వార్త,మున్సిపాలిటీల పరిధిలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి జాతీయ రహదారి నుండి విజేత కాలనీ వరకు ఒక కోటి 30 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు పనులకు ఆదివారం ఉదయం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముత్తంగి పరిధిలో గల నూతన కాలనీలలో సిసి రోడ్లు, యూజీడీలు, పార్కులు, వీధి దీపాల ఏర్పాటుకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కమిషనర్ అజయ్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, మేరాజ్ ఖాన్, కిట్టు, రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లపోచమ్మ ఆలయంలో చండీ యాగం

పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు

బోరంచ ఆలయంలో చండి యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

మనూర్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త: మండల పరిధిలోని బోరంచ గ్రామంలోని శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో ఆదివారం చండి యాగం పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండల పరిధిలోనా ఆయా గ్రామాలకు చెందిన దంపతులు యాగంలో పాల్గొని పూజలు నిర్వహించారు.ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేను ఆలయ ఇఓ శివరుద్రప్ప, ఆలయ చైర్మన్ మల్లయ్య, ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు నవరాత్రి ఉత్సవాలను పురష్కరించుకుని నిత్యం అన్నదానం చేస్తున్నట్లు ఇఓ శివరుద్రప్ప పేర్కొన్నారు.కార్యక్రమంలో నాయకులు భోజిరెడ్డి, గుండెరావు, నారాయణఖేడ్ ఆర్టీసి డిపో మేనేజర్ మల్లేషయ్య, ఇంచార్జి పాండు, ఎస్ కోటేశ్వరరావు,ఆలయ అర్చకులు శ్రీకాంత్‌స్వామి, సిద్దు, నాగయ్యస్వామి, ప్రవీణ్ స్వామి, సిబ్బంది శ్రీకాంత్‌రెడ్డి శేఖర్, రమేష్‌రెడ్డిలు పాల్గొన్నారు

మత్తుకు చిత్తవుతున్న యువత భవిష్యత్తు!

ఫోన్ కొట్టు..గంజాయి పట్టు.. యువకులు, విద్యార్థులే టార్గెట్‌గా గంజాయి దందా సంపన్నులపిల్లలు, విద్యార్థులే ఎక్కువగా బానిసలు

ఫోటోరైటప్ 01. ఇటీవల గంజాయి అమ్ముతూ పట్టుబడిన వారిని పట్టుకున్న పోలీసులు (ఫైల్‌ఫోటో)

హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త: హుస్నాబాద్ పట్టణంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా గంజాయి దందా జోరుగా సాగుతుంది. అధికారుల పర్యవేక్షణ లేని కారణంగానే దందాకు అడ్డు అదుపు లేకుండా సాగుతుందని పెద్ద ఎత్తున ప్రచారం సాగుతుంది. జల్సాలకు అలవాటుపడ్డ కొంత మంది అక్రమార్కులు సులువుగా డబ్బులు సంపాదించాలనే లక్ష్యంతో ఈదందాను యధేచ్ఛగా సాగిస్తున్నట్లు తెలుస్తోంది.ఈ అక్రమదందా నిర్వాహకులు విద్యార్థులు, యువతను టార్గెట్ చేసి వారిని ఈ మత్తు పదార్థాలకు బానిసలను చేసి వారి ద్వారానే ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్లు వినిపిస్తుంది. పట్టణ కేంద్రంలో ఎప్పుడు రద్దీగా ఉండే ప్రదేశాలలోనే తాగుతున్నారంటే ఇక్కడ ఏ మేరకు విక్రయాలు జరుగుతున్నాయోఅర్థం చేసుకోవచ్చు.ముఖ్యంగాహుస్నాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయం నుండి మార్కెట్ యార్డు సంది, నాగారం రోడ్డులోని ఎస్టి హాస్టల్ దారితో పాటు పట్టణ కేంద్రంలోని నూతనంగా నిర్మించిన డబుల్‌బెడ్‌రూం కాలనీతోపాటు ఆ కాలనీ రోడ్డులో, కరీంనగర్ రోడ్డులోని సబ్ స్టేషన్ ఆవరణలో, ఎల్లమ్మ చెరువు కట్టకు, కోర్టు వెనకాల గల సందులలో ఈ దందాను అక్రమార్కులు గుట్టుచప్పుడుకాకుండా చేస్తున్నారని అందిన సమాచారం మేరకు తెలుస్తుంది. హుస్నాబాద్ పట్టణమే ప్రధాన కేంద్రంగా ఈ దందా కొద్ది రోజులుగా మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతుంది. గంజాయి విక్రయ దారులు గతంలో కార్లు, జీబులు లాంటి వాహణలలో వచ్చి విక్రయాలు జరిపే వారని అయితే పోలీసుల తనిఖీలు ఎక్కువ కావడంతో వారి ట్రెండ్ మార్చుకుని కరీంనగర్, హుజురాబాద్, జనగాం లాంటి ప్రదేశాల నుండి ద్విచక్ర వాహనాల ద్వార ఎంత కావాలంటే అంత తీసుకుని కొద్ది గంటల వ్యవదిలోనే సరఫరా చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ గంజాయి మహమ్మారికి హుస్నాబాద్ పట్టణప్రజలతోపాటునియోజకవర్గం లోని హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట, చిగురుమామిడి మండలాలలకు చెందిన యువత,విద్యార్థులుసైతంబానిసై మత్తుతో చిత్తవు తున్నారు.

కరీంనగర్, హుజురాబాద్,జనగాంటూ హుస్నాబాద్...!

అక్రమార్కులు గంజాయిని కిలోల కొద్ది కొనుగోలు చేసి హుస్నాబాద్‌కుతరలిస్తున్నారనికరీంనగర్, హుజురాబాద్, జమ్మికుంట, జనగాంలకు రైలుమార్గంఉండడంతో ఎక్కడెక్కడి నుండి సరుకును దిగుమతి చేసుకోవడంతో పాటు చాకచక్యంగా వ్యవహరిస్తూ యువతకు గాలం వేసి ఈఅక్రమరవాణాకు వినియోగించుకుంటున్నట్లు విశ్వస నీయ సమాచారం మేరకు తెలిసింది.

యువకులు, విద్యార్థులే టార్గెట్...

పట్టణంతోపాటు వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు, యువతను టార్గెట్ చేస్తున్న అక్రమార్కులు వారికి ఈ మత్తుఅలవాటుచేయించివారిద్వారానే దందా సాగిస్తున్నారు. అంతే కాకుండా ఈ మత్తుకు అలవాటు పడినవారినిడబ్బులఆశచూపివారి దందాలో భాగ స్వాములనుసైత ంచేసుకుంటున్నారనితీవ్రంగా వినిపిస్తుంది.ఫ్యాషన్‌కోసంసిగరేట్‌అలవాటు చేసు కుంటున్నయువతగంజాయికి అలవాటు పడి జీవితాలను నాషనం చేసుకుంటున్నారు.

. ఫోన్ ద్వారానే దందా...

గంజాయిదందానిర్వాహకులుఈవ్యాపారాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. ఫోన్ కోడ్ల ద్వార విక్రయాలు నిర్వహిస్తున్నారని, గతంలో గంజాయిని దుకానాలలో, బేకరీలలో, పాన్‌షాప్‌లలో,హోటల్‌లలోచాక్లేట్ కవర్‌లలో పెట్టిఅమ్మేవారని,ప్రస్తుతంపోలీసులతనిఖీలు పెరగడంతో ఇంటి వద్ద నుండి ఫోన్లు చేస్తే చాలు ఎంత కావాలో అంతా కొద్ది సమయంలోనే వారికి కావాల్సిన చోట్లకు చేర్చుతున్నట్లు సమాచారం.

. సంపన్నుల పిల్లలే ఎక్కువ...

పిల్లలపై తల్లితండ్రుల నిఘా కొరవడడం, ఇస్టాను సారంగా డబ్బులు ఇస్తుండడంతో సంపన్నుల పిల్లలు పక్కదారి పడుతున్నారు. మంచి భవిష్యత్తు ఉన్న విద్యార్థులకు ఈమత్తుకు బానిసలను చేసి వారి జీవితాలనుఅక్రమార్కులు చిత్తు చేస్తున్నారు. ఈ మత్తుకు ఎక్కువ శాతం సంపన్నుల పిల్లలు అలవాటు పడితే, నిరుపేదకుటుంబాలకు చెందిన యువత కూడా అలవాటుపడిగంజాయికిడబ్బులులేకుంటే దొంగతనాలకు కూడా పాల్పడుతున్నట్లు ఆరోపనలు ఉన్నాయి.

. పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు...

పట్టణంలో గంజాయి విక్రయాలు యధేచ్ఛగా జరుగుతున్నాయనేది బహిరంగ సత్యమే. ఈ దందాపై పూర్తిస్థాయి నిఘా పెట్టి అక్రమార్కులను అడ్డుకోవాల్సిన అధికారులు పట్టిపట్టనట్లు వ్యవహరించడంతోనే ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయల్లా సాఫీగా సాగుతుందని ఆరోపనలు జోరుగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ దందాపై ఉక్కు పాదం మోపి గంజాయికి అలవాటు పడ్డ యువత, విద్యార్థులను మత్తు నుండి విడిపించాల్సిన అవసరం ఉందని ఈ ప్రాంత మేదావులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా హుస్నాబాద్ ప్రాంతంలోని డబుల్‌బెడ్ రూం కాలనీతో పాటు సబ్ స్టేషన్, మోడల్ స్కూల్ ప్రాంతాలలో ఎప్పటికప్పుడు పోలీస్, ఎక్సైజ్ అధికారులు పర్యవేక్షించాలని, లేని పక్షంలో ఈ అక్రమార్కుల వల్ల అటుగా వేల్లే ప్రజలతో పాటు మహిళల మాన, ప్రాణాలతో పాటు విలువైన బంగారు వస్తులకు కూడా ప్రమాదం లేకపోలేదు.

మహచండీదేవిగా దుర్గామాత

పూజలు చేస్తున్న భక్తులు

**పాపన్నపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త ఃఃః

ఆమనగల్లులో విలేకరులతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావు

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

ఆమనగల్లు, సెప్టెంబరు 28, ప్రభాతవార్త: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ కాంగ్రెస్‌కి గుణపాఠం తప్పదని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావు అన్నారు. ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు పూర్తిగా విఫలం చెందిందని, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీపై ప్రజలు తిరుగుబాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని అర్జున్‌రావు జోస్యం చెప్పారు. ఆమనగల్లు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకుడు సయ్యద్‌ఖలీల్, పార్టీ శ్రేణులతో కలిసి అర్జున్‌రావు విలేకరులతో మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతో ప్రజాపాలన గాడితప్పిపోవడంతో విసిగిపోయిన తెలంగాణ ప్రజలు కెసిఆర్ నాయకత్వంలోని రామరాజ్యాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. సకాలంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల అభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ఓటమిని ముందే అంచనా వేసిన రాష్ట్ర సర్కారు ఉద్దేశపూర్వకంగా ఎన్నికల నిర్వహణను హైకోర్టు తీర్పు ఒత్తిడికి గురై ఆదరబాదరకు తెరలేపిందన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్‌కు పట్టం కట్టాలని అర్జున్‌రావు కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు గండికోట శంకర్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

చేవెళ్లలో శాఖాహార ర్యాలీని నిర్వహిస్తున్న చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య

శాకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం : ఎమ్మెల్యే యాదయ్య

చేవెళ్ల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త : ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ధాన్యం తప్పని సరిగా చేయాలని చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య పిలుపునిచ్చారు. రామన్న గూడ మాజీ సర్పంచ్ లావణ్య శంకర్‌లు నిర్వహించిన శాఖాహార ర్యాలీని ఆదివారం చేవెళ్ల మండలం కేంద్రంలో చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ ఆరోగ్యంగా అనందంగా జీవించడానికి శాఖహారంతో పాటు ధ్యానం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అకులు అలం తినే జంతువులు కొండలు గుట్టలు ఎక్కుతుంటే మాసం తింటున్న మానవుడు మాత్రం సరిగ్గా నడువలేక పోతున్నాడన్నారు. మనిషి రోజు రోజుకు రోగాలపాలై మంచం ఎక్కుతున్నాడన్నారు. గాంధీ, బుద్ధ భగవానుడు, అంబేద్కర్ లాంటి మహాశయుల మార్గాన్ని అశయాన్ని బ్రహ్మర్షి పితామహ పత్రీజీ అచరించారన్నారు. సమాజం మార్పుకు శాఖాహార ర్యాలీలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలక్రిష్ణా, సదానందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిరమిడ్ సోసైటీ మాస్టర్స్, దామోదర్‌రెడ్డి, బాలక్రిష్ణా, లక్ష్మీ, బంగ్లా అంజనేయరెడ్డి, నవీన్, బాలక్రిష్ణారెడ్డి, చంద్రశేఖర్, రాజశేఖర్, ప్రవీన్, శైలజ, తిరుపతయ్య, లావణ్య, విష్ణు, బాబు, రాజేందర్‌గౌడ్, వెంకటేష్, శ్రీనివాస, యాదయ్య తదతరులు పాల్గొన్నారు.

జాషువాకు నివాళులర్పిస్తున్న నాయకులు

జాషువా జయంతిని అధికారికంగా జరపాలి

మంచాల సెప్టెంబరు 28 ప్రభాతవార్త : ఆరుట్ల గ్రామంలో గుర్రం జాషువ 130వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాషువ రచయితగా గబ్బిలం, కవి కోకిల, నవయుగ కవిగా, విశ్వ కవిగా, చక్రవర్తిగా, రచనలు, బిరుదులు, ఉపాధ్యాయుడిగా, తన రచనలు అభ్యుదయ భావాలు కలిగిన సాంప్రదాయ కవిగా, వేదన భరిత అనుభవంతో జీవిత అనుభవంతో మానవ జీవితాన్ని వ్యాఖ్యానించిన కవి జాషువా జీవితం నుండి ఒక ఎమ్మెల్సీగా చట్టసభలో ఎన్నో అనుభవాలను తెలిపిన మహాకవి గుర్రం జాషువ అని అన్నారు.ఇలాంటి మహాకవి దళితుడైనందున ప్రభుత్వం ఆయన జయంతి వేడుకలు అధికారికంగా జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా కంబాలపల్లి భాస్కర్, ప్రజా సంఘాల నాయకుడు, మాజీ ఎం.పి.టి.సి చీరాల రమేష్, మంకు మురళి,మాదుగుల కృష్ణ , గుడ్డు మల్లి చంద్రయ్య, అనంగాల పరమేష్, జానీ పాషా, పున్నం రాము, కోర జంగయ్య, తదితరులు పాల్గొని జాషువా ఘనమైన నివాళులు అర్పించారు.

ఆమనగల్లులో కెటిఆర్‌కు ఘన స్వాగతం

ఆమనగల్లు, సెప్టెంబరు 28, ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్‌కు ఆమనగల్లు పట్టణంలో ఆదివారం ఘన స్వాగతం లభించింది. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాగర్జన బహిరంగసభకు తరలివెళుతున్న కెటిఆర్‌కు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వాగతం పలికారు. తలకొండపల్లి మండల మాజీ జడ్పిటిసి కల్వకుర్తి నియోజకవర్గ కీలక నేత ఉప్పల వెంకటేశ్ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుండి బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఆమనగల్లుకు తరలివచ్చారు. కెటిఆర్ పట్టణంలో రాజీవ్ చౌరస్తా వద్దకు చేరుకోగానే వాహనం నుండి బయటకు వచ్చి ప్రజలకు అభివాదం చేయగా, ప్రజలు ఒక్కసారిగా కేరింతలు కొట్టారు. అంతకు ముందు డిజె సౌండ్‌తో గులాబిపార్టీ పాటలకు శ్రేణులు డాన్స్‌లు చేస్తూ ఆకట్టుకున్నారు. బస్టాండ్ ప్రాంతానికి చేరుకోగానే అభి మానులు బాణాసంచాలు కాల్చి సందడి చేశారు. భారీగా తరలివచ్చిన అభిమానులు కెటిఆర్ కాన్వా య్‌ను అనుసరిస్తూ ముందుకు కదలింది. కార్యక్రమంలో ఉప్పల వెంకటేశ్, సీఎల్ శ్రీనివాస్‌యాదవ్, పొనుగోటి అర్జున్‌రావు, పత్యనాయక్, నిర్మళశ్రీశైలంగౌడ్, నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, సయ్యద్ ఖలీల్, సోన శ్రీనునాయక్, టిప్పు సుల్తాన్, పంతునాయక్, దేరంగుల గణేశ్, దేరంగుల వెంకటేశ్ ఉన్నారు.

అభిమానులతో కరచాలనం చేస్తున్న మాజీ మంత్రి కెటిఆర్

జిల్లెడు చౌదరిగూడలో రాజుకున్న ఎన్నికల వేడి

జిల్లేడు చౌదరిగూడెం, సెప్టెంబరు, 28 ప్రభాతవార్త: జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలకు సంబంధించిన ఎన్నికల రిజర్వేషన్లను ప్రభుత్వం విడుదల చేయడంతో స్థానికంగా రాజకీయ వర్గాల్లో ఎన్నికల వేడి ప్రారంభమైంది. ఈ వివరాలను సంబంధిత అధికారులు విడుదల చేశారు. మండలంలోని తొమ్మిది ఎంపిటిసి స్థానాల రిజర్వేషన్లు ఇలా ఇన్నాయి. మండలంలోని ఎదిర ఎస్‌టి, గుంజల్‌పహాడ్ ఎస్సీ, ఇందిరనగర్ ఎస్సీ మహిళ, తుమ్మలపల్లి బీసీ, జిల్లెడు బీసి మహిళ, పద్మారం బిసి మహిళ, పెద్ద ఎల్కిచర్ల బిసి, వీరన్నపేట జనరల్ మహిళ, చేగిరెడ్డి ఘనాపూర్ జనరల్ స్థానాలుగా ఉన్నాయి. సర్పంచ్ రిజర్వేషన్లు ఇల్లా ఉన్నాయి. చేగిరెడ్డి ఘనాపూర్ బిసి జనరల్, చింతకుంటతాండ ఎస్‌టి మహిళ, చౌదరిగూడ జనరల్ మహిళ, ధర్మ్యాతాండ ఎస్‌టి జనరల్, ఎదిర బిసి మహిళ, ఎల్కగూడ బిసి జనరల్, గాలిగూడ జనరల్ మహిళ, గుంజల్‌పహాడ్ ఎస్సీ జనరల్, గుర్రంపల్లి ఎస్సీ జనరల్, ఇందిరనగర్ బిసి మహిళ, జాకారం జనరల్ జిల్లెడు బిసి మహిళ, కాస్లాబాద్ ఎస్‌టి జనరల్, లచ్చంపేట జనరల్, ముష్టిపల్లి బిసి జనరల్, పద్మారం బిసి జనరల్, పెద్ద ఎల్కిచర్ల ఎస్సీ మహిళ, పీర్జాపూర్ జనరల్, రావిర్యాల బిసి జనరల్, తూంపల్లి జనరల్, తుమ్మలపల్లి బీసి మహిళ, వాచ్చ్యతాండ జనరల్ మహిళ, వనంపల్లి ఎస్సీ మహిళ, వీరన్నపేట జనరల్ మహిళ స్థానాలుగా ఉన్నాయి. ఎన్నికల రిజర్వేషన్లు విడుదల కావడంతో ఆయా గ్రామాలలో ఆశా వాదులు ఎన్నికలను సిద్ధం అవుతున్నారు.

పూడూరు మండలంలో..

పూడూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త : పూడూరు మండలం పరిధిలో 13 ఎంపిటిసి స్థానాలకుగాను ఆయా నియోజకవర్గాలకు రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు శనివారం రాత్రి అధికారులు వెల్లడించారు. (1)ఎన్కెపల్లి జనరల్, (2)మన్నెగూడ బిసి జనరల్,(3)అంగడి చిట్టంపల్లి బిసి మహిళ, (4)చెన్‌గోముల్ బిసి జనరల్, (5)చీలాపూర్ ఎస్‌సి మహిళ,(6)పూడూరు జ బిసి మహిళ,(8)పెద్ద ఉమ్మెంతాల్ ఎస్‌సి జనరల్, (9)మేడిపల్లి కలాన్ ఎస్‌సి జనరల్,(10)కడ్మూరు బిసి జనరల్,(11)కంకల్ జనరల్ మహిళ, (12)మంచన్‌పల్లి బిసి మహిళ, (13)నిజాంపేట్ మేడిపల్లి జనరల్ మహిళగా రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా పూడూరు జడ్పీటీసిగా ఎస్‌సి మహిళ, ఎంపిపిగా ఎస్‌సి మహిళకు కేటాయించినట్లు వివరించారు.

ఆమనగల్లు ఈసారి జనరల్‌కే!

ఎంపిపి, జడ్పీటీసి స్థానాలు ఒకే కేటగిరీకి ఖరారు

కొందరికి మోదం-మరికొందరికి ఖేదం మిగిల్చిన రిజర్వేషన్ల కోటా

వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్న నేతలు

ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయం

ఆమనగల్లు, సెప్టెంబరు 28, ప్రభాతవార్త : స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల వ్యవహారం కొందరికి మోదం.. మరికొందరికి ఖేదంగా మారింది. ఆయా స్థానాలపై ఆశలు పెట్టుకున్న నేతల అంచనాలు తల్లకిందులవడంతో ఎలాగైన అధికారం చేతిలో ఉంచుకోవటానికి వ్యూహాత్మకంగా పావులు కదపటానికి అనుచరులతో చర్చలు జరుపుతున్నారు. సామాజిక కోణంలో బిసీ, ఎస్సీ, ఎస్టీ, జనరల్‌తోపాటు మహిళలకు స్థానాలు కేటాయిసూ రిజర్వేషన్లను ప్రకటించారు. జిల్లా పరిషత్ సీఈఓ సారథ్యంలో అధికారులు రిజర్వేషన్ల కసరత్తు చేపట్టారు.

జిల్లా కలెక్టర్ జడ్పిటిసి, ఎంపిపి స్థానాల రిజర్వేషన్లు ఎస్టి, ఎస్సి, బిసి, జనరల్ రిజర్వేషన్లు, మహిళా రిజర్వేషన్లు లాటరీ పద్ధతిలో కేటాయింపులు చేపట్టారు. ఈ వివరాలు ఇలా ఉన్నాయి.. ఆమనగల్లు ఎంపిపి, జడ్పీటీసితోపాటు 5 ఎంపిటీసిలు, 13 పంచాయతీ సర్పంచ్‌ల స్థానాలకు రిజర్వేషన్లు కేటాయించారు. అందరూ ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్న ఆమనగల్లు ఎంపిపి, జడ్పీటీసి స్థానాలు ఈసారి జనరల్ కోటాకు రిజర్వ్ చేశారు. ఆమనగల్లు మండల పరిషత్‌లో 5 ఎంపిటీసి నియోజకవర్గాలు కోనాపూర్, ఆకుతోటపల్లి, పోలెపల్లి, మేడిగడ్డ, మంగళపల్లి ఉన్నాయి. అలాగే 13 గ్రామపంచాయతీలు ఆకుతోట పల్లి, చెన్నం పల్లి, చింతలపల్లి, కోనాపూర్, కొత్తకుంటతండా, మంగళపల్లి, మేడిగడ్డ, పోలెపల్లి, రాంనుంతల, సీతారాంనగర్‌తండా, శెట్టిపల్లి, సింగంపల్లి, శంకర్‌కొండతండాలు ఉన్నాయి. 5 ఎంపిటీసి స్థానాలలో బీసీలకు2 (జనరల్1, మహిళ1) ఎస్టీలకు 2 (జనరల్1, మహిళ1) మరొక స్థానాన్ని అన్‌రిజర్వ్‌కు (జనరల్) కేటాయించారు. అలాగే మండల పరిధిలోని 13 పంచాయతీ సర్పంచ్‌ల పదవులకు బీసీలకు 5 స్థానాలు (3 జనలర్. 2 మహిళలు) 4 ఎస్టీలకు (జనరల్ 2, మహిళలు 2) ఎస్సీలకు 3 (జనరల్ 2, మహిళ 1) మరొక స్థానం అన్‌రిజర్వ్ (జనరల్)కు కేటాయిం చారు. ఎంపీపీ, జడ్పిటిసి స్థానాలతోపాటు పంచాయతీ సర్పంచ్‌ల స్థానా లకు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయింది. ఇప్పుడు అందరి చూపు ఎన్నికల నోటిఫికేషన్ వైపు మళ్ళింది. రిజర్వేషన్‌ల కేటాయింపులు ఖరారు కావడం తో గ్రామాల్లో ఎన్నికల సెగలు రాజుకుంటున్నాయి.

ఎంపిటిసి స్థానాలు ఇలా..

ఆకుతోటపల్లి-బిసి (జనరల్), కోనాపూర్-బిసి (మహిళ), మంగళపల్లి-ఎస్టీ (మహిళ) మేడిగడ్డ-జనరల్, పోలెపల్లి (ఎస్టీ జనరలర్)

చేవెళ్ల కోర్టులో ఫేక్ అర్డర్ కలకలం!

బాధ్యులపై చర్యలకు జిల్లా న్యాయస్థానం అదేశం

చేవెళ్ల, సెప్టెంబరు 28, ప్రభాతవార్త : చేవెళ్ల కోర్టులో నకిలీ ఇంజక్షన్ అర్డర్ వ్యవహారం కలకలం సృష్టిస్తోంది. ఈ వ్యవహారంపై సీరి యస్ అయిన జిల్లా న్యాయస్థానం బాధ్యులపై తక్షణ చర్యలకు ఆదేశించింది. వివరాల్లోకి వెళితే.. ఐఎ నంబర్ 710/2024 ద్వారా ఒఎస్ నంబర్ 220/2024లో గత ఏడాది అక్టోబరు 1న నకిలీ ఇంజక్షన్ అర్డర్ జారీ చేశారని బార్ అసోసియేషన్ సభ్యురాలు పి.రోజారెడ్డి న్యాయమూర్తి ఫిర్యాదు చేశారు. నకిలీ ఆర్డర్ ప్రకారం..షాబాద్ తహసీల్దార్ మండల పరిధిలోని నాగర్‌కుంట గ్రామంలోని సర్వే నంబర్ 50లో 8.27 కుంటల విస్తీర్ణం గల భూమిని ధరణిలో బ్లాక్ చేయించారని కోర్టుకు వివరించారు. వాస్తవానికి ఐఎ నంబర్‌లో ఎలాంటి ఇంజక్షన్ ఆర్డర్ జారీ అవ్వలేదని రోజారెడ్డి పేర్కొంటూ నకిలీ పత్రాలను సృష్టించిన వ్యక్తులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

కోర్టు ఫైళ్లు తారుమారు?

సిసి పుటేజీ విచారణలోనూ నిర్ధారణ

మరోవైపు గతంలో ప్రముఖ న్యాయవాది ఒకరు ఓ సివిల్ దావాకు సంబంధించి బెంచ్ హాల్‌లో ఇష్టాను సారంగా తిరుగుతూ పలు వ్యాఖ్యలు చేశారని, ఒఎస్ నంబర్ 125/2020లో ఐఎ నంబర్ 417/2020లో మంజూరు చేసిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగించాలని పట్టుబట్టారని, మరో సీనియర్ న్యాయవాదితో వాగ్వివాదానికి దిగారని కోర్టు అధికారులు జిల్లా న్యాయ స్థానానికి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కోర్టు ఆవరణలో ఏమి జరుగుతోందని అసహనం వ్యక్తంచేసిన న్యాయమూర్తి దీనికి సంబంధించిన సిసి పుటేజిని పరిశీలించాలని కోర్టు సూపరిండెంట్‌ను అదేశించారు. దీంతో సిసి పుటేజీ పరిశీలించగా సదరు న్యాయవాది రికార్డుల గదిలోకి వెళ్లి ఫైల్స్‌ను చూస్తున్నట్లు చూసి తాను తెచ్చుకున్న డైరిలో నుండి కాపీలను ఫైల్‌లో పెడుతున్న దృశ్యం స్పష్టంగా కనిపించటంతో ఈ విషయాన్ని జిల్లా న్యాయ స్థానం దృష్టికి తీసుకెళ్లారు. చేవెళ్ల న్యాయ స్థానం ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించిన జిల్లా న్యాయ స్థానం ప్రాథమిక విచారణ చేసింది. తప్పు జరిగిందని స్పష్టమవడంతో నోటీలు జారీ చేసి తగు చర్యలు తీసుకోవాలని కోర్టు అధికారులు అదేశించింది.

చేవెళ్ల కోర్టు భవనం

నకిలీ ఇంజక్షన్ అర్డర్ వ్యవ హారంలోనూ బాధ్యులపైన చర్యలు తీసు కోవాలని కోర్టు అధికారులకు జిల్లా న్యాయ స్థానం అదేశాలు జారీ చేసింది.

న్యాయమూర్తిపైనే ఆరోపణలా!

చేవెళ్ల కోర్టులో జరుగుతున్న అవకతవకలపై జిల్లా న్యాయ స్థానానికి ఫిర్యాదులు చేసినందుకు కొందరు న్యాయవాదులు న్యాయమూర్తిపై అసత్య అరోపణలు చేయటం తగదని బార్ అసోసియేషన్ వర్గాలు ఖండిచాయి. ముక్కుసూటిగా పని చేస్తున్న న్యాయ మూర్తులపైన తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. నకిలీ ఇంజక్షన్ అర్డర్‌ను ఎవరు? ఎక్కడ తయారు చేశారన్న విషయాన్ని నిగ్గుతేల్చాలని కోరుతున్నారు. న్యాయ మూర్తికి తెలియకుండా న్యాయమూర్తి సంతం పోర్జరీ చేశారా? నకిలీ ఇంజక్షన్ అర్డర్‌పైన ఉన్న స్టాంపులు ఒరిజినలా? నకిలీవా? అనేది తేలాలని కోరారు.

చరిత్రలో చిరస్థాయిగా నిలిచే పనులే చేస్తా

చేవెళ్ల మాజీ జడ్పిటిసి మాలతీ కృష్ణారెడ్డి

చేవెళ్ల, సెప్టెంబరు 28, ప్రభాతవార్త: ప్రజలకు నిత్యం ఉపయోగపడే పనులను, చరిత్రలో చిరస్థాయిగా నిలిచే పనులను మాత్రమే చేస్తామని చేవెళ్ల మాజీ జడ్పిటిసి మర్పల్లి మాలతీ కృష్ణారెడ్డి అన్నారు. వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన దుర్గామాత భక్తులకు నిలువ నీడ లేక పోవడంతో వర్షంలో తడుస్తూ భక్తులు పడుతున్న ఇబ్బందులను గ్రహించి స్వంత నిధులతో దుర్గా మాత భక్తులకు తల దాచుకునేందుకు పడుకు నేందుకు షేడ్ నిర్మాణంకు చేవెళ్ల మాజీ జడ్పిటిసి మర్పల్లి మాలతీ కృష్ణారెడ్డి ముందుకు వచ్చారు. దుర్గామాత భక్తులకు నిర్మించే షేడ్‌కు ఆది వారం గ్రామస్తులతో భక్తులతో కలిసి శంకుస్తాపన చేశారు. ఈ సంద ర్భంగా చేవెళ్ల మాజీ జడ్పిటిసి మర్పల్లి మాలతీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ భక్తులు సేద తీరేందుకు పెద్ద షేడ్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. చిరస్థాయిగా నిలిచే పనులు చేపట్టేందుకు ఎల్లప్పుడు ముందు ఉంటామన్నారు. ప్రజలు సమస్యలను తీర్చేందుకు ప్రజలకు అవసరమైన పనులు చేసేందుకు నిరంతరం పాటుపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ జెఎల్ఆర్, చేవెళ్ల మాజీ జడ్పిటిసి బాల్‌రాజ్, చేవెళ్ల మాజీ ఎంపిటిసి గుండాల రాములు, గ్రామస్తులు బుడ్డన్నగారి జంగారెడ్డి, అర్ద శేఖర్‌రెడ్డి, కనకమామిడి ఆనంతరెడ్డి, కనకమామిడి మల్లారెడ్డి, అల్లాడ వెంకట్‌రెడ్డి, నత్తి క్రిష్ణారెడ్డి, వడ్ల ఆనంద్, మంగలి యాదగిరి, కందవాడ మూణిక్యం, చాకలి క్రిష్ణా,బురాన్ విఠలయ్య, ప్రశాంత్, తలారి యాదయ్య, బిజెపి నాయకులు పాండురంగారెడ్డి, డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి,అత్తెల్లి అనంతరెడ్డి, గుడిపల్లి మధుసూదన్‌రెడ్డి, అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుర్గా మాత భక్తుల కోసం షేడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న

పెన్షనర్ల హామీలు అమలు చేయాలి

విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి

ఆమనగల్లు, సెప్టెంబర్28, ప్రభాతవార్త: ఆమనగల్లు సెక్టార్ విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన అధ్యక్షునిగా నారోజు రామనాథం, ప్రధాన కార్యదర్శిగా నల్లజంగయ్యలు నూతనంగా ఎన్నికయ్యారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆమనగల్లు సెక్టార్ నూతన కార్యవర్గ సంధర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన నూతన కార్యవర్గ ఎంపికకు సెక్టార్ పరిధిలోని ఆమనగల్లు, మాడుగుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాలకు చెందిన రిటైర్డ్ ఉద్యోగులు, ఫ్యామిలి పెన్షన్‌దారులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ సమక్షంలో నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి పెన్షనర్ల ఎదుర్కుంటున్న సమస్యలపై చర్చించారు. ఇటీవల ప్రభుత్వము ఇచ్చిన హామీలన్నిటికీ తక్షణమే జీవోలు ఇవ్వాలని డిమాండ్ చేయడం చేశారు. రిటైర్ అయిన ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన బకాయిలు, ప్రయోజనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేయడం చేశారు. ఐదు విడతల కరువు బత్యాలను ప్రకటించి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా నగదు రహిత హెల్త్ కార్డులు, నూతన వేతన సవరణలను వెంటనే అమలుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. విశ్రాంత ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌లు నెరవేర్చకుంటే త్వరలోనే కార్యాచరణనతో ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం ఆమనగల్లు సెక్టార్‌కు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సెక్టార్ సంఘం అధ్యక్షులుగా నారోజు రామనాథం, ప్రధాన కార్యదర్శిగా నల్ల జంగయ్య, ఆర్థిక కార్యదర్శిగా జిల్లెల సుదర్శన్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా ఎంగలి బాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా జి వెంకట్ రెడ్డి,టి. సుజాత, సంయుక్త కార్యదర్శిగా టి. నారాయణగౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా లట్టుపల్లి హరికిషన్‌రెడ్డి ప్రచార కార్యదర్శిగా సి.శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కౌనిలర్స్‌గా కసిరెడ్డి పురుషోత్తంరెడ్డి, గుర్రం భద్రయ్య, ఎల్.నర్సిరెడ్డి, టీ విద్యాధర్, మహాలింగం, ఆంజనేయులు ఎన్నుకున్నారు.



నూతన కార్యవర్గ సభ్యులకు సన్మానం చేసిన దృశ్యం

పాలమాకుల పోరాటాలు స్ఫూర్తిదాయకం

షాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త : భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా పాలమాకుల జంగయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు షాబాద్ మండల సిపిఐ పార్టీ కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం తెలిపారు. శనివారం ఆయన షాబాద్ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఈనెల 21వ తేదీ నుండి 25వ తేదీ వరకు పంజాబ్ రాష్ట్రంలోని చండీగర్ పట్టణ కేంద్రంలో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ 25వ జాతీయ వసభలలో సిపిఐ పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పాలమాకుల జంగయ్య ఎన్నికయ్యారని తెలిపారు. ప్రస్తుతం సిపిఐ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా ఆయన పనిచేస్తున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నో ఉద్యమాలు, రాజీలేనిపోరాటాలు నిర్వహించి బడుగు బలహీన వర్గాల కోసం అలుపెరుగకుండా అహర్నిశలు శ్రమిస్తూ అందరి మన్ననలు పొందిన వ్యక్తిగా గుర్తింపు పొందారని తెలిపారు. రాష్ట్ర పార్టీ ఏ పిలుపును ఇచ్చినా జిల్లాలో అందరి నాయకత్వాన్ని ఏకంచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఆయన కృషి ఎంతగానో ఉందన్నారు. జిల్లాలో విద్యార్థి, యువజన, మహిళ లాంటి ప్రజా సంఘాలను బలోపేతం చేయడంలో ఆయన ప్రముఖ పాత్ర వహించారని, అలాంటి వ్యక్తికి పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడుగా నియమించడం హర్షదయాకమన్నారు. ప్రజలతో మమేకమవుతూ పార్టీలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రఘురాం, నారాయణ, మధు కుమార్, తదితరులు ఉన్నారు.

సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా నియమితమైన జంగయ్యను సన్మానిస్తున్న పార్టీ నాయకులు

బిక్షపతి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

బిక్షపతికి విద్యారత్న పురస్కారం

మంచాల సెప్టెంబరు 28 ప్రభాతవార్త : ప్రొఫెసర్ జయశంకర్ విద్యారత్న పురస్కారం అందుకున్న డాక్టర్ ఎస్.కే బిక్షపతి దంపతులను ఆదివారం మండల అధ్యక్షులు కొత్తూరు శేఖరప్ప శాలువా, పూలమాలల వేసి సన్మానించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం మంచాల మండల అధ్యక్షుడు కొత్తూరు శేఖరప్ప, ప్రధాన కార్యదర్శి జక్క హరీష్ ఆధ్వర్యంలో జరిగింది. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో, విద్యారంగానికి చేసిన కృషి కి గాను డాక్టర్ ఎమ్మెస్ రెడ్డి శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళ్ల శస్త్ర చికిత్స చేయించుకున్న వాళ్లకు కళ్లద్దాలు అందించారు. ఈ సందర్భంగా వి.ఆర్.వన్ ట్రస్ట్ చైర్మన్ కుకుడాల వెంకటేశ్వర్ రెడ్డి, జన సందేశ్ ఫౌండేషన్ చైర్మన్ జి లచ్చి రెడ్డి, రాష్ట్ర నాయకులు వి.వెంకట రెడ్డి , జక్క నాగభూషణ్, జక్క పరమేష్ వెంబడి ఈశ్వరప్ప బకున రాజప్ప, ఏ నూతల రాజు, బిర్యాని సతీష్, బకున రాజేశ్వర్, జక్క పెంటప్ప, కడియాల పరమేశ్వరి, అక్షి త, నరసింహారెడ్డి, బాలరాజు, జక్క చంద్రశేఖర్, నూకం రాజు, ాండాల జంగయ్య, కృష్ణ, రాజేందర్ రెడ్డి, సత్య గౌడ్, మారగోని శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో వీధి దీపాలు



వీధి దీపాలు ఏర్పాటు చేసిన దృశ్య

నగదును అందజేస్తున్న చెలిమి ఫౌండేషన్ సభ్యులు

నిరుపేద కుటుంబానికి చెలిమి ఫౌండేషన్ చేయూత

గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త): ఆర్థికంగా ఇబ్బందులలో ఉన్న నిరుపేద కుటుంబానికి గజ్వేల్ పట్టణానికి చెందిన చెలిమి ఫౌండేషన్ ప్రతినిధులు చేయూతనిచ్చారు. జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామానికి చెందిన భునారి నరేందర్ వ్యవసాయంతో పాటు ఇతర పనులను చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుండగా ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందాడు. అతనికి భార్య రేవతితో పాటు ఇద్దరు కుమారులు రాజు, వరుణ్, కూతురు లిఖితలు ఉన్నారు. ఇంటి పెద్దను కోల్పోయి దయనీయ స్థితిలో ఉన్న నరేందర్ కుటుంబం విషయాన్ని చెలిమి ఫౌండేషన్ సభ్యుడు తులసిదాస్ ద్వారా తెలుసుకున్న ఫౌండేషన్ ప్రతినిధులు ఆదివారం గ్రామానికి వెళ్ళి ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.3,500 విలువైన నిత్యావసర సరుకులతో పాటు రూ.11,500 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో చెలిమి ఫౌండేషన్ అధ్యక్షుడు మంగిలిపల్లి కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు గుంటుకు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నాగపురి రమేష్, సహాయ కార్యదర్శి చేపూరి సంతోష్, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, తంగెళ్లపల్లి భగవంత్, చిందం సుభాష్, గుర్రం తులసిదాస్, టెంటు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పరిష్కారానికి బోరుమోటారు మంజూరు

సిర్గాపూర్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త: మండల పరిధిలోని కడపల్ గ్రామంలోని 8,9వ వార్డులలో తాగునీటి సమస్య తాండవిస్తోందని కాలనీల వాసులు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్‌ల దృష్టికి తీసుకుపోగా స్పందించిన ప్రజా ప్రతినిధులు కాలనీల్లో బోరు మోటారును మంజూరు చేయగా ఆదివారం కాలనీల్లో ఏర్పాటు చేశారు. తాగు నీటి సమస్య పరిష్కారినిక బోరుమోటారు మంజూరు చేయడం పట్ల గ్రామ ప్రజలు ఎంపి, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు.

శివాని షెట్కార్ సేవలు అభినందనీయం

..ఎంపీ సురేష్ షెట్కార్, సబ్ కలెక్టర్ ఉమా హారతి

నారాయణఖేడ్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త : శివాని షెట్కార్ సేవలు అభినందనీయమని ఎంపీ సురేష్ షెట్కార్, సబ్ కలెక్టర్ ఉమా హారతిలు కొనియాడారు. షేట్కార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివాని షేట్కార్ ఆధ్వర్యంలో నిర్వహించి దసరా శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సురేష్ కుమార్ షేట్కార్, ఉమా హారతి సబ్ కలెక్టర్, డీఈఓ వెంకటేశ్వర్లు, అనుపమ సంజీవ రెడ్డి మార్గదర్శనం చేశారు. ప్రభుత్వ పాఠశాలల 170 మంది విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చేసి అందరిని ఆకట్టుకున్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఆటలతో పాటు చదువులో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ స్వరూప్ షెట్కార్, మన్మధ కిషోర్, సాహిల్ పటేల్, చంద్ర శేఖర ఆచార్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల కోసమే ప్రజా నాట్యమండలి

కొండాపూర్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త : మండల కేంద్రంలో ప్రజానాట్యమండలి ద్వితీయ మహాసభ ఆదివారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఏనాగభూషణం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కళాకారుల కోసం కాదు కళా ప్రజల కోసం అనే నినాదంతో ప్రజానాట్యమండలి పనిచేస్తుందని ఆయన అన్నారు మండలంలో అనేకమంది వృత్తి కళాకారులు ఉన్నారు వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపచేయాలని అయన అన్నారు. బస్సు ప్రయాణంలో రాయితీ కల్పించి, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి అదేవిదంగా వృత్తి కళాకారులకు పెన్షన్ లు, గుర్తింపు కార్డులు మంజూరు చేయలన్నారు అందులో భాగంగా నూతన ప్రజానాట్యమండలి కమిటీ ఎందుకు ఇవ్వడం జరిగింది. ప్రజానాట్యమండలి మండల అధ్యక్షునిగా : వి రాజు, ఉపాధ్యక్షులు:వి అనిల్, జి అశోక్ ప్రధాన కార్యదర్శి: ఎం కృష్ణ సహాయ కార్యదర్శులు పి రాజు జి మల్లేశంకమిటీ సభ్యులు వి యేసు, సుధాకర్, పుష్పమ్మ నీరజ, వాణి, శ్రీలత సంజీవులు ఎన్నుకోవడం జరిగిందన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం వాగు బ్రిడ్జ్ కిందలభ్యం

నిజాంపేట, సెప్టెంబరు 28 ప్రభాతవార్త : నిజాంపేట మండల కలిహేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగదర్ గ్రామం శివారులోని బ్రిడ్జి దగ్గర పాత బ్రిడ్జి కింద వాటర్ లో మృతదేహం కనబడినది ,వయసు అందజా 30 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల మధ్యలో ఉంటాడు, 4 న్న 5 రోజుల క్రితం వాటర్ లో పడినట్టు ఉన్నాడు, ఎక్కడి నుంచో కొట్టుకొని వచ్చి బ్రిడ్జి కింద కట్టేలకు తట్టుకున్నది, కుళ్లిపోయిన స్థితిలో ఉన్నాడు, ఫేస్ కనపడకుండా ఉబ్బి ఉంది, బట్టలు లేకుండా కుళ్లిపోయిన స్తితి లో ఉన్నాడు, ఎక్కడైనా మిస్సింగ్ కేసు నమోదు అయి ఉంటే లేదా ఎవరైన గుర్తు పడితే కింది నంబర్స్ కి కాంటాక్ట్ చేయగలరు. పోలీసు వారు తెలియపరిచినారు. 8712656761, 8712656734 , 8712661858 .

నేత్రదానం మహాదానం

-నంగునూరి సత్యనారాయణ

గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త): గజ్వేల్ పట్టణంలోని 17వ వార్డుకు చెందిన కల్లూరి చంద్రకళ ఆదివారం మరణించారు. విషయం తెలుసుకున్న గజ్వేల్ మాజీ ఉపసర్పంచ్ లయన్ నంగునూరి సత్యనారాయణ మృతురాలి కుటుంబసభ్యుల సమ్మతితో గజ్వేల్ ఐ హాస్పిటల్ వారు చంద్రకళ నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ నేత్రదానం మహాదానం అని, ఒకరి నేత్రాలను తీసుకొని డాక్టర్లు మరో నలుగురికి కంటిచూపు వచ్చేవిధంగా చేస్తారని తెలిపారు. నేత్రదానానికి సహకరించిన కుటుంబసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాచారం ఆలయ డైరెక్టర్, వాసవి క్లబ్ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్, తాజా మాజీ కౌన్సిలర్ భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, బబ్బూరి రజిత, కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ధి బిక్షపతి, కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, లయన్ దొంతుల సత్యనారాయణ, ఉప్పల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో ఎంఆర్ చెక్కుల పంపిణీ

వెల్దుర్తి , సెప్టెంబర్ 28, ప్రభాతవార్త: మాసాయిపేట మండలంలోని పోతనపల్లి గ్రామానికి చెందిన దేవుళ్ల ఆనంద్ సీఎం రిలీఫ్ చెక్కు 33,000 చెక్కును అందించడం జరిగిందని మాసాపేట మండలం బిజెపి అధ్యక్షులు నాగేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం నాడు మండల కేంద్రమైన మాసాపేటలో ఇట్టి చెక్కులను కృషిచేసిన ఎంపీ రఘునందన్ రావు ఆధ్వర్యంలో సీఎంఆర్ కు చెక్కును పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కిషన్ మోర్చా అధ్యక్షుడు మల్లేష్ ఎస్ సి మోర్చా అధ్యక్షుడు బాబు మండల ప్రధాన కార్యదర్శి రవికిరణ్ నాయకులు నరేందర్ రాజు నరేష్ బాలకృష్ణ సంతోష్ శ్రీకాంత్ గౌడ్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు .

వర్షాలకు కూలుతున్న బురుజు..

పురాతన బురుజు వర్షానికి కూలిపోతున్న దృశ్యం

..తప్పిన ప్రమాదం

వెల్దుర్తి , సెప్టెంబర్ 28, ప్రభాతవార్త: మండలంలోని మంగళపర్తి గ్రామంలో గల పురాతన బురుజు శనివారం నాడు కురిసిన వర్షానికి కూలిపోయింది. దీంతో బురుజు ముందటి ఉన్న రెండు నివాస గృహాలు దెబ్బతిన్నాయి. గ్రామానికి చెందిన కే నర్సింహులు. సత్యనారాయణ ఇల్లు ధ్వంసం అయ్యాయి. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ముందస్తుగానే వారు జాగ్రత్తతో వేరే చోటికి వెళ్లడం వల్ల పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు తెలిపారు. సంబంధిత అధికారులు శిథిలావసకు చేరిన బురుజును ఇళ్ల మధ్యలో నుండి తీసివేయాలని కోరుతున్నారు. బుజ్జి శిథిలవసకు చేరడం వల్ల కూలుతుండడంతో పక్కన ఉన్న నివాస గృహాలకు నష్టం వాటిలే ప్రమాదం ఉందని అధికారులు వెంటనే స్పందించి నష్టం వాటి యొక్క ముందే బురుజులు తీసివేసే ప్రయత్నం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రధాని మోడీను అనుసరిద్దాం

ప్రధాని మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నాయకులు

నర్సాపూర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త: నర్సాపూర్ పట్టణంలోని బిజెపి మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షులు వాల్ దాస్ రాధా మల్లేష్ గౌడ్ నివాసంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమం బిజెపి జిల్లా అధ్యక్షుడు రాధా మల్లేష్ గౌడ్ తో పాటు స్థానిక బిజెపి నాయకులు వీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు దేశంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ఇంకా జరగబోయే అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివిధ కార్యక్రమాల గురించి క్లుప్తంగా వివరించారు. ప్రధాని మోడీ సందే శాలను నర్సాపూర్ బిజెపి నాయకులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్య క్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్ దాస్ రాధా మల్లేష్ గౌడ్ తో పాటు జిల్లా కార్యదర్శి బాలరాజు, జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘసాని రాజు, బోర్ వెల్ రాంరెడ్డి, బిజీ వైఎం నాయకులు అరవింద్

రాధా మల్లేష్‌గౌడ్‌తో పాటు బిజెపి నాయకులు

దుర్గా మాతకి ప్రత్యేక పూజలు చేసిన మల్లేష్ గౌడ్

నర్సాపూర్‌లో మహాలక్ష్మి అమ్మవారు దేవిగా దర్శనమిచ్చిన

నర్సాపూర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త: దేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా హిందూ వాహిని ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలోని ధర్మశాలలో శ్రీ దుర్గామాతను ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆదివారం శ్రీ దుర్గామాత అమ్మవారు మహాలక్ష్మి దేవి అవతారంగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా భక్తులు శ్రీ దుర్గా మాతకి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని నాయకులు గోపి గౌడ్‌తో పాటు హిందూ వాహిని నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా నర్సాపూర్ పట్టణంలోని శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా హిందువాహిని అధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్‌దాస్ రాధా మల్లేష్ గౌడ్ బిజెపి నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు చేశారు. దుర్గామాత అమ్మ వారిని దర్శించుకున్న వారు మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ తో పాటు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్, మెదక్ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు గుండం శంకర్, జిల్లా కార్యవర్గ బాలరాజు, జిల్లా ఎస్టి మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ , నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు చంద్రయ్య, నర్సాపూర్ పట్టణ ప్రజల కార్య

బిజెపి అధ్యక్షుడు వాల్‌దాస్ రాధా మల్లేష్ గౌడ్, ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేశ్‌గౌడ్

భజన పాటీల్లో పాల్గొన్న ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నిర్వాహకులు

ఎమ్మెల్యేను సన్మానించిన నిర్వాహకులు

జహీరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త: జహీరా బాద్ పట్టణంలోని భవాని మాత మందిరంలో కొనసాగుతున్న భజన పోటీలను ఆదివారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు తిలకించారు. పట్టణంలో అంతరాష్ట్ర భజన పోటీలు ప్రతి సంవత్సరం దసరా పర్వదినాల్లో నిర్వహించడం శుభపరిణామమని నిర్వాహకులను ఎమ్మెల్యే కొనియాడారు. భజన పోటీలను తిలకించిన ఎమ్మెల్యేను, అతిథులను భజన పోటీల నిర్వా హకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివ కుమార్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండ ప్ప, మాజీ ఆత్మ కమిటి చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలు, మాజీ కేతకి ఆలయ కమిటి చైర్మన్ నీల వెంకటేశం, బిఆర్ఎస్ ఝురాసంగం మండల అధ్యక్షులు వెంకటేశం, నాయకులు ఓంకార్, అక్షయ్ దేశ్‌పాండే తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ట్రై సైకిల్‌లు పంపిణీ

అమీన్‌పూర్, సెప్టెంబర్ 28 ప్రభాత వార్త మానవతా సేవలో భాగంగా అమీన్‌పూర్ మున్సిపల్ కార్యా లయం ఆవరణలో డొనేట్ కార్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. వారి సౌజ న్యంతో ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ తో కలిసి మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ 15 మంది దివ్యాంగులకు త్రిచక్ర సైకిళ్లను అంద జేశారు. డొనేట్ కార్డ్ సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఆయన అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, నవనీత జగదీష్, కోఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

కొండాపూర్,సెప్టెంబర్28(ప్రభాతవార్త): భారీ వర్షాలతో 40 ఎకరాల్లో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. శనివారం మండలం సైదాపూర్ గ్రామ శివారులో భారీ వరద ఉద్రిక్తతకు రహదారి కొట్టుకు పోయింది. సదాశివపేట, టేకులపల్లి, అనంతసాగర్ మోమిన్ పేట్ వైపు రాకపోకలు నిలిచాయి. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సైదాపూర్ శివారులోని రహదారి స్థానిక నాయకులతో కలసి ప్రస్తుత పరిస్థిని పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన కొట్టుకుపోయిన రోడ్డు మరమ్మతులు చేయాలని. స్థానిక ఎమ్ ఆర్ ఓ అశోక్‌కుతెలిపారు. సైదాపూర్ పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వాతావరణ శాఖ తీవ్ర వర్షాలు ఉంటాయని హెచ్చరించిన ప్రభుత్వం అప్రమత్తంగా లేదు. ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరించాలని తెలిపారు. నిరక్ష్యం చేయకుండా, సైదాపూర్ గ్రామ శివారులో కొట్టుకుపోయిరోడ్డును ప్రజలను ఇబ్బందులు లేకుండా వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలి సైదాపూర్ గ్రామ శివారులోని రోడ్డు కొట్టుకుపోవడంతోచుట్టుపక్కలఉన్న40ఎకరాలవరి, పత్తిపంటలు నష్టపోయాయని ఎమ్మెల్యే దృష్టికీ తీసుకొచ్చారు. రైతుల పట్ల ప్రభుత్వం నిరక్ష్యం విడాలని ప్రభుత్వానికి హితవు పలికారు. తక్షణమే పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.


రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సర్పంచుల రిజర్వేషన్‌లు ఖరారు

నర్సాపూర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త: నర్సాపూర్ మండల పరిధిలోని 35 గ్రామ పంచాయతీల సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. శనివారం నర్సాపూర్ మండల పరి షత్ కార్యాలయంలో ఎంపీడీవో మధులత ఆధ్వర్యంలో అధికారులు మండల గ్రామ పంచాయతీల సర్పంచుల వివరాలను ప్రకటించారు. ఈ మేరకు నర్సాపూర్ మండల లోని ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్ లా రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి ఆవంచ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి బి సి మహిళ రిజర్వేషన్ కేటాయించగా అహ్మద్‌నగర్ బీసీ జనరల్, బ్రాహ్మణ పల్లి బీసీ జనరల్, ఇబ్రహీంబాద్ బీసీ జనరల్, జక్కపల్లి బిసి జనరల్, కాగజ్ మద్దూర్ బిసి మహిళా, కాజీపేట బీసీ జనరల్, లింగాపూర్ బీసీ జనరల్, నాగులపల్లి బిసి మహిళ, పెద్ద చించకుంట బీసీ మహిళ, రెడ్డిపల్లి బీసీ మహిళ, మహమ్మదాబాద్ బీసీ జనరల్, గూడెం గడ్డ బిసి మహిళ, చిన్న చింతకుంట ఓసి మహిళ, గొల్లపల్లి ఓసి మహిళ, మంతూర్ ఓసి జనరల్, నతత్నయపల్లి ఓసి జనరల్, సీతారాంపూర్ ఓసి జనరల్, తుల్జారాంపేట్ ఓసీ జనరల్, రుస్తుం పేట్ ఓసీ మహిళా, రామచంద్రపూర్ ఓసి మహిళ, పిల్లి కుంట తండా ఎస్టీ మహిళ, రంజా తాండా ఎస్టీ జనరల్, రూప్సింగ్ తండా ఎస్టీ మహిళ, ఎల్లారెడ్డి గుడా తండా ఎస్టీ జనరల్, ఎర్రక్నుట తండా ఎస్టీ జనరల్, ఆద్మపూర్ ఎస్టీ జనరల్, మాదాపూర్ ఎస్టీ మహిళ, నారాయణ పూర్ ఎస్టీ జనరల్, తుజాల్పూర్ ఎస్టీ మహిళ, అచ్చంపేట ఎస్సీ మహిళ, చిప్పల్ తుర్తి ఎస్సీ జనరల్, మూసాపేట్ ఎస్సీ జనరల్, తిరుమలా పూర్ ఎస్సీ జనరల్ లో రిజర్వేషన్లు కేటాయించగా ఎల్లాపూర్ గ్రామపంచాయతీకి ఎస్సీ మహిళకు కేటాయించారు.

నర్సాపూర్ మండల ఎంపీటీసీ రిజర్వేషన్లు

నర్సాపూర్ మండలంలో 10 ఎంపీటీసీ స్థానాలు ఉండగా రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి ఆవంచ ఎంపీటీసీ స్థానానికి ఎస్టీ జనరల్ కేటాయించగా నాగులపల్లి ఎస్టీ మహిళ, అహ్మద్‌నగర్ ఎస్సీ జనరల్, లింగాపూర్ ఎస్సీ మహిళ, కాగజ్ మద్దూర్ బీసీ జనరల్, కాజీపేట బీసీ మహిళ, చిన్నచిత్తకుంట బీసీ మహిళ, బ్రాహ్మణపల్లి బీసీ జనరల్, చిప్పల్ తూర్తి ఓసి మహిళా , రుస్తంపేట్ ఎంపీటీసీ స్థానానికి బీసీ జనరల్ గా రిజర్వేషన్లు వచ్చాయని అధికారులు తెలిపారు.

ఆశావాహుల్లో హుషారు..

వెల్దుర్తి , సెప్టెంబర్ 28, ప్రభాతవార్త: ఎట్టకేలకు స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. ఎప్పుడు ఎప్పుడు అని ఎదురు చూస్తున్నా ఆశావా అన్నంలో రిజర్వేషన్ రావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం నాడు విడుదల చేసిన రిజర్వేషన్ ప్రక్రియ ఈ విధంగా ఉంది. వెల్దుర్తి మండలంలో జెడ్పిటిసి రిజర్వేషన్ ఎస్సీ ఉమెన్ కాగా ఎంపీపీ రిజర్వేషన్ ఎస్సీ జనరల్. అలాగే మండలంలో ఎంపిటిసిల రిజ ర్వేషన్లు ఈ విధంగా ఉన్నాయి మండల కేంద్ర ్మైన వెల్దుర్తి వన్ ఎస్సీ ఉమెన్. బిసి ఉమెన్. ఉప్పు లింగాపూర్ ఎస్సీ జనరల్ బండపోస నపల్లి బీసీ జనరల్ అసాల్పూర్ ఓసి ఉమెన్ కుకునూరు ఓసీ జనరల్ ఎం జలాల్పూర్ బీసీ ఉమెన్ మంగళపర్తి ఓసి జనరల్ మానేపల్లి బీసీ జనరల్‌గా విడుదల చేశారు. అలాగే మండలం లో 23 గ్రామపంచాయతీలో గాను సర్పంచ్ రిజర్వేషన్లు ఈ విధంగా ఉన్నాయి. మండల కేంద్రమైన వెల్దుర్తి ఎస్సీ జనరల్. ధర్మారం ఎస్సీ ఉమెన్. కుకునూర్ ఎస్సీ జనరల్. ఎద్దులపల్లి ఎస్సీ ఉమెన్. చర్లపల్లి ఎస్టి ఉమెన్. మహమ్మద్ నగర్ తండా ఎస్టీ జనరల్. ఉప్పు లింగాపూర్ ఓసి జనరల్. శెట్టిపల్లి కలాన ఓసీ జనరల్. బస్వాపూర్ ఓసి ఉమెన్. యశ్వంత రపెట్ ఓసి ఉమెన్. అరె గూడెం ఓ సి ఉమెన్. నెల్లూరు ఓ సి జనరల్. అస్సాల్పూర్ ఓసి జనరల్. సంచిరెడ్డిపల్లి తండా ఓ సి ఉమెన్. మంగళపర్తి బీసీ ఉమెన్. మనేపల్లి బీసీ జనరల్. అనుగులపల్లి ఎస్సీ జనరల్. దామరంచ బిసి ఉమెన్. రామాయపల్లి ఎస్సీ జనరల్. బండ పోసాని పల్లి బీసీ ఉమెన్. ఎలకపల్లి బిసి ఉమెన్ చేరిల బిసి జనరల్. ఏం జలాల్పూర్ బీసీ జనరల్‌గా రిజర్వేషన్లు అధికారులు ఖరారు చేశారు.

అంగరంగ వైభవంగా బోనాల ఊరేగింపు

కొల్చారం, సెప్టెంబర్ 28(ప్రభాతవార్త): కొల్చారం మండల పరిధిలోని రంగంపేట గ్రామంలో దేవి శివన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బోనాల ఊరేగింపు కార్య క్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు ఇండ్లల్లో బోనాలను అందంగా ముస్తాబు చేసిన బోనాలను ముందుగా అమ్మవారి మండపం వద్దకు తీసుకువచ్చి అక్కడినుండి నుండి గ్రామంలోని దుర్గా మాత ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. శివసత్తుల నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు ,యువకుల కేరింతలతో బోనాల ఊరేగింపు దారి పొడుగునా ఘనంగా కొనసాగింది. బోనాల ఊరేగింపును డిసిఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్, మాజీ ఎంపీటీసీ గోకని రాజా గౌడ్ ,గుమ్మడికాయ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటీ సభ్యులు బొద్దుల రమేష్ బాబు, పాల్గొన్నారు.

పాతబస్తీలో వైభవంగా బెంగాలీ సర్బోజ్జయినీ దసరా మహోత్సవాలు

చార్మినార్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలో దసరా సందర్భంగా బెంగాలీలు శ్రీ సర్బోజ్జయినీ దుర్గామాత ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. చార్కమాన్ బెంగాలీ సమితి ఆధ్వర్యంలో శనివారం రాత్రి చార్మినార్ నుంచి శ్రీ దుర్గామాత విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం ఘాన్సీ బజార్‌లోని పి. సత్యనారాయణ భవ్‌లో దుర్గామాత విగ్రహాన్ని మండపంలో ప్రతిష్టించారు. వందలాది మంది బెంగాలీలు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. కాగా బెంగాలీలు ఎక్కువగా ఉన్న ఘాన్సీ బజార్, ఝూలా, చార్‌కమాన్, కోఠీరివాడి, షక్కర్‌కోట ప్రాంతాలలో ఘనంగా పలు బెంగాలీ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సర్బోజ్జయినీ దుర్గామాత ఉత్సవాలు జరుగుతున్నాయి.

వృద్ధులకు దసరా పండుగకు దుస్తుల పంపిణీ

వృద్ధులకు దసరా పండగకు వస్త్రాలు అందచేస్తున్న అన్నదాన సేవ సమితి ప్రతినిధులు

జహీరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త: పట్టణంలో అన్నదాన సేవ సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వృద్ధులైన పేదలకు నూతన వస్త్రాలు, నిత్యం అన్నదన వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. అక్టోబరు 2న జరుపుకునే దసరా పండగను పురస్కరించుకుని ఆదివారం పట్టణంలోని 80 మందికి పైగా పేద మహిళలకు చీరలు, పురు షులకు టీ షర్టులు, లుంగీలు అందచేశారు. కార్యక్రమంలో అన్నదాన సేవ సమితి సభ్యులు బెజుగం రాజయ్య, విజయ్ కౌలాస్, బరూర్ దత్తాత్రి ముదిరాజ్, బాల చెందర్, పాండయ్య, వెంకటేశం, సునీల్, శివరాజ్, సంగప్ప, శ్రీశైలం పాల్గొన్నారు.

గంగ్వార్ చౌరస్తాలో ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్‌ను సన్మానిస్తున్న నాయకులు

ఎంపి సురేష్‌శెట్కార్‌కు ఘన సన్మానం

న్యాల్‌కల్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త: నారాయణఖేడ్ నుంచి జహీరాబాద్ వైపు వెళుతున్న జహీరాబాద్ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్‌ను ఆదివారం మండల పరిధిలోని ముంగి, గంగ్వార్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ నాయకులు సాదరంగా స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఎంపి సురేష్‌శెట్కార్ వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, న్యాల్‌కల్ సొసైటీ చైర్మన్ సిద్దలింగయ్యస్వామి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గుండంగారి తిరుపతిరెడ్డి, నాయకులు రఫీయోద్దిన్, భద్రుస్వామి, బలరాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ముంగి రత్నం, జీవన్‌రెడ్డి, అశ్విని పాటిల్, కాశీనాథ్, రంజిత్, డాక్టర్ అశోక్, విఠల్, గోపాల్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, అడివప్ప, విశ్వనాథ్, సత్తయ్య, విజయన, సరేష్, కిష్టన్న, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

చౌటకూరులో సిఎస్ఐ సెంట్రల్ చర్చిలో సండే ఆరాధనల దృశ్యం

సీనియర్ సిటిజన్స్‌ని గౌరవించాలి

సండే ఆరాధనలలో రవీందర్

చౌటకూరు, సెప్టెంబరు 28, ప్రభాతవార్త: మండల కేంద్రమైన చౌటకూరులోని సిఎస్ఐ సెంట్రల్ చర్చిలో ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సారి కూడా ఆదివారం సీనియర్ సిటిజన్స్ సండే ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రెస్బిటర్ ఇంచార్జి గురువులు రెవ.యంరవికుమార్ ఆధ్వర్యంలో సండే ఆరాధనలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ 60 సంవత్సరాల వయసున్న వారిని గౌరవిస్తూ సహాయ సహకారాలు అందించాలని సూచించారు.ఆరాధన కార్యక్రమాల్లో యం సుధర్మ, పాస్‌టోట్ సెక్రటరీ కె గాబ్రియేల్ , సువర్డ్ డి ప్రేమ్ కుమార్, కమిటి సభ్యులు బి పురుషోత్తం, బి ప్రభు కిరణ్, టి భూమేష్, యూత్ సభ్యులు ప్రసన్న, మనోజ్, సుకుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థలకు ఖరారైన రిజర్వేషన్లు

అల్లాదుర్గం, సెప్టెంబరు 28, ప్రభాతవార్త: మండల జడ్పీటిసి స్థానం ఎస్సి జనరల్‌కు రిజర్వే కాగా ఎంపిపి స్థానం ఎస్సీ మహిళకు రిజర్వు అయింది. ఇదివరకు జడ్పీటిసి బిసి మహిళ, ఎంపిపి ఓసి జనరల్‌లుగా ఉన్న విషయం పాఠకులకు విధితమే. మండలంలో16 గ్రామ పంచాయితీలు ఉండగా 3పంచాయితీలు ఎస్టీలకు, మరో మూడు పంచాయితీలు ఎస్సీలకు, ఆరుపంచాయితీలు బిసిలకు, నాలుగుపంచాయితీలు జనరల్‌కు కేటాయించినట్లు ఎంపిడిఓ పేర్కొన్నారు. పంచాయితీలవారిగా రిజర్వేషన్లు పరిశీలిస్తే... గొల్లకుంట గిరిజన తండా (ఎస్టీ జనరల్), నడిమితాండా (ఎస్టీ జనరల్), సీతానగర్ (ఎస్టి మహిళకు) రిజర్వు అయ్యాయి. గడిపెద్దాపూర్ (ఎస్సి జనరల్), ముస్తాపూర్ (ఎస్సీ జనరల్), చేవెళ్ల (ఎస్సీ మహిళకు) కేటాయించారు. అల్లాదుర్గం (బిసి మహిళకు), అప్పాజిపల్లి (బిసి మహిళకు), బహిరన్‌దిబ్బ (బిసి జనరల్), సిల్వర్ (బిసి జనరల్), ముప్పారం (బిసి మహిళకు), రాంపూర్ (బిసి జనరల్)కు రిజర్వు కాగా కాగితంపల్లి (మహిళ జనరల్), వెంకట్‌రావు పేట (జనరల్), రెడ్డిపల్లి (జనరల్), మాందాపూర్ (మహిజ జనరల్)కు రిజర్వు అయినట్లు ఎంపిడిఓ ప్రకటించారు.

8 ఎంపిటిసి స్థానాలకు ఖరారైన రిజర్వేషన్లు

అల్లాదుర్గం, సెప్టెంబరు 28, ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకుని మండలంలోని 8 ఎంపిటిసి స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేస్తూ అధికారులు ప్రకటించారు. రాంపూర్ (ఎస్టీ జనరల్), గడిపెద్దాపూర్ (ఎస్సీ మహిళ), ముస్తాపూర్ (ఎస్సీ జనరల్), అప్పాజిపల్లి (బిసి మహిళ), చేవెళ్ల (బిసి జనరల్), కాగితంపల్లి (బిసి జనరల్), సిల్వర్ (బిసి మహిళ), అల్లాదుర్గం-1 (మహిళ జనరల్), అల్లాదుర్గం-2 (జనరల్)కు కేటాయిస్తూ అధికారులు రిజర్వేషన్లు విడుదల చేశారు.

ఆస్తి తగాదాలతో సైనికుడు ఆత్మహత్యాయత్నం

దుబ్బాక, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త : ఆస్తి తగాదాలతో ఓ సైనికుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న హృదయ విధాకార సంఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం చీకోడ్ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన దొడ్ల అశోక్ గౌడ్ ఆర్మీలో సైనికుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఆస్తి పంపకాల్లో కుటుంబ సభ్యుల మధ్య గత కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఆస్తి పంపకాల్లో వాటా ఇవ్వడంలేదని తన తల్లి సులోచన, తమ్ములు అరుణ్ కుమార్, ప్రవీణ్ కుమార్ లతో పాటు వీరికి సహకరిస్తున్న ఇదే గ్రామానికి చెందిన చెలుకల నర్సారెడ్డి, జి శ్రీనివాస్ గౌడ్, జి అంజలిలే బాధ్యులని సూసైడ్ నోట్ రాసి, సెల్ఫీ వీడియో తీసి గుర్తు తెలియని మాత్రలు వేసుకున్నాడు. నా చావుతోనైనా సమాధానం దొరుకుతుందని సూసైడ్ నోట్ లో పేర్కొన్నాడు. తన భార్య పల్లవికి, పిల్లలు హృదయ,శివేంద్ర, బాబాయి రమేశ్ గౌడ్, పిన్ని, సన్నీ, బన్నీ, మిత్రుడు సుధాకర్ లకు ఇక సెలవంటూ బాధాతప్త హృదయంతో మాత్రలు మింగాడు. అశోక్ ప్రస్తుతం సిద్దిపేట ప్రైవేటు ఆసుపత్రిలో ప్రాణాపాయస్థితిలో చికిత్స పొందుతున్నాడు.

మర్కుక్ నూతన తహసీల్దార్‌గా సరిత

మర్కుక్, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త): నంగునూరు మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన సరిత మర్కుక్ మండలానికి బదిలీపై వచ్చారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన ప్రవీణ్‌రెడ్డి దూల్‌మిట్టకు బదిలీ అయ్యారు. మర్కుక్ మండలానికి నూతన తహసీల్దార్‌గా వచ్చిన సరిత బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజలకు, రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తామని తెలిపారు.

తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న సరిత

దుబాయ్‌లో బతుకమ్మ వేడుకల్లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్సీఅంజిరెడ్డి

బతుకమ్మ పండగ ప్రపంచ వ్యాప్తంగా ఫేమస్

దుబాయ్‌లో ఐపీఎఫ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడకలు

రామచంద్రాపురం, సెప్టెంబరు 28, ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా బతుకమ్మ అని బిజెపి పట్టభద్రులు ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. ఆదివారం దుబాయ్‌లోని ఇండియన్ పీపుల్స్ ఫోరమ్ (ఐపీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడకల్లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, పలువురు ఎంపిలతో కలిసి ఎమ్మెల్సీ అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ఘనంగా జరుపుకునే బతుకమ్మ పండగను దుబాయ్‌లో జరుపుకోవడం ఆనందంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. బతుకమ్మ పండగను జరుపుకుంటున్న ఐపిఏఫ్ సంస్థ ప్రతినిధులను ఎమ్మెల్సీ ప్రత్యేకంగా అభినందించారు. బతకమ్మ పండగ ప్రపంచ వ్యాప్తంగా ఫేమస్ అయిందని అంజిరెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.

సామాజిక స్పృహ కలిగిన పాటలకే ప్రేక్షకుల ఆదరణ

జహీరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త: సామాజిక స్పృహ కలిగిన పాటలకే ప్రేక్షకుల ఆదరణ ఉంటుందని సినీ నిర్మాత, డిసిసిబి చైర్మన్ మల్కాపురం శివకుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలో ఏ ర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రవణవి ప్రెసెంట్స్ చేసిన నవీన్‌కుమార్ నిర్మించిన ప్రాణమా అనే ఫోక్ సాగ్ సిడిని శివకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని వి డుదల చేశారు. కార్యక్రమంలో పాటల నిర్మాత నవీన్‌కుమార్, డిఓపి శ్రీకాంత్ దేవర, కొండా (ప్రవీ ణ్ పిక్చోరియల్స్) మ్యూజిక్ డైరెక్టర్ శివ కె లింక్స్ విష్ణు, సింగర్ సాయి అదిత్, పాండు మాస్టర్, బిట్టు డాన్సర్, బెల్లెట్ రాజు, వినయ్‌పాటిల్, జి సుహాస్, చంటి సతీష్,, విజయకుమర్ శెట్టి, జనార్ధన్‌రెడ్డి, లక్ష్మి ప్రసన్న, సంగీత, శరణయ్యస్వామి, పోలీస్ ప్రవీణ్ పాటిల్, మాలతి తదితరులు పాల్గొన్నారు.

ప్రాణమా ఫోక్ సాంగ్ పాటల సీడిని విడుదల చేస్తున్న డిసిసిబి చైర్మన్, సినీ నిర్మాత శివకుమార్

నేడు సండే మార్కెట్‌లో బతుకమ్మ వేడుకలు

-3 ఉత్తమ బతుకమ్మలకు నగదు బహుమతులు

-5గురు మహిళలకు పట్టు చీరలు, కన్సోలేషన్ ప్రైజులు

-కార్పోరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, సెప్టెంబరు 28, ప్రభాతవార్త: ఈ నెల 29న తెలంగాణ సాంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండగ వేడుకలను రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీ సండే మార్కెట్‌లో బతుకమ్మ పండగను నిర్వహిస్తున్నట్లు కార్పోరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటి సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ తెలిపారు. బతుకమ్మల నిమజ్జనానికై రాయసముద్రం చెరువు వద్ద ఉన్న కోనేరును జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించారు. కోనేరులోని నీటిని తోడేసి కొత్తగా నీరు నింపాలని, పరిసరాల్లో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని అధికారులకు కార్పోరేటర్ సూచించారు. సండే మార్కెట్ వద్ద స్టేజ్, సౌండ్ సిస్టం ఏర్పాట్లను కార్పోరేటర్ పరిశీలించారు.

రాయసముద్రంను పరిశీలిస్తున్న కార్పోరేటర్ పుష్పనగేష్

కార్యక్రమంలో ఐలాపూర్ ఐలేష్, చిగురు శ్రీను ముదిరాజ్, నాగరాజు గౌడ్, కిరణ్ గౌడ్, సంపత్ గౌడ్, రాములు యాదవ్, సంతోష్, మహిపాల్ గౌడ్, కృష్ణ, గారెళ్ల శ్రీశైలం, సామ్రాట్, రఫీ, మల్లేష్, సుంకు స్వామి, రవిగౌడ్, హన్మంతు, రమేస్, కాసాల వీరేశం, కుమ్మరి రాజు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చూపించాలి

సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్

హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త: వచ్చే స్థానిక ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ సత్తా చాటాలని ఆ పార్టీ సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేష్ అన్నారు. ఆదివారం రోజున పట్టణంలోని అణభేరి సింగిరెడ్డిల అమరుల భవన్‌లో పార్టీ మండల నాయకులు పిట్టల మొగిలయ్య అధ్యక్షతన అత్యవసర మండల కౌన్సిల్ సమావేశ ం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రిజర్వేషన్‌ల ప్రకారం గ్రామీణ ప్రాంతాలలో నిత్యం ప్రజ లతో ఉండే తమ పార్టీ శ్రేణులు భరిలో దిగేందుకు సిద్దంగా ఉన్నారని, వారి గెలుపుకు పార్టీ కార్యకర్తలు, యువతీ, యువకులు, ప్రజా సంఘాల నాయకులు బాద్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు జాగీర్ సత్యనా రాయణ, పొదిల కుమారస్వామి, నాయకులు రాజ్‌కుమార్, పద్మ, బాలయ్య, రఘుపతి, సమ్మయ్య, కిష్టయ్య, రమేష్, భాస్కరాచారి, స్వామి, వీరయ్య, ఎల్లయ్యతో పాటు ఉన్నారు.

జహీరాబాద్ నుంచి ముంబాయికి రైలును నడిపించండి

-రైల్వే సహాయమంత్రికి బిజెపి జిల్లా అధ్యక్షురాలి వినతి

రామచంద్రాపురం, సెప్టెంబరు 28, ప్రభాతవార్త: జహీరాబాద్ నుంచి ముంబాయికి నేరుగా రైలు సౌకర్యం కల్పించాలని కేంద్ర రైల్వే సహాయమంత్రి సోమన్నను భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు చిన్నమైల్ గోదావరి అంజిరెడ్డి వినతి చేశారు. ఆదివారం కేంద్ర సహాయ మంత్రి సోమన్న నాగులపల్లి రైల్వే స్టేషన్‌లో గోదావరి అంజిరెడ్డి మర్యాద పూర్వకంగా కలుసుకుని వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ నాగులపల్లి రైల్వే స్టేషన్‌లోని రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద పబ్లికన అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలన్నారు. సికింద్రాబాద్-వాడి సెక్షన్‌లోని తెల్లాపూర్ మున్సిపాలిటి పరిధిలోని నాగులపల్లి రైల్వే స్టేషన్ వద్ద లెవక్ క్రాసింగ్ గేట్లు చాలా సేపు గేటును మైసి ఉంచుతుండటంతో, రామచంద్రాపురం-జహీరాబాద్ వరకు రైల్వే లైన్‌లో సురక్షితమైన క్రాసింగ్ పాయింట్లు లేకపోవడంతో అటుగా ప్రయాణించే ప్రజలు, విద్యార్థులు పాట్లు పడాల్సి వస్తోందని, అందుకు అవసరమైన ప్రదేశాల్లో పాదచారుల అండర్ బ్రిడ్జిలు నిర్మించాల్సి అవసరం ఉందన్నారు. పీఓబీ స్థలాల నిర్మాణంకు తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. సమస్యలు సానుకూలంగా విన్న మంత్రి సోమన్న సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారని గోదావరి అంజిరెడ్డి పేర్కొన్నారు. నాగులపల్లి రైల్వే స్టేషన్ నుంచి తెల్లాపూర్ వరకు 1 కిలోమీటరు మేర రోడున్డ కనెక్టివిటీతో పాటు, జహీరాబాద్ రైల్వే స్టేషన్‌లో రైల్వే పోలీసు అవుట్ పోస్ట్, పూర్ణ-తిరుపతి ఎక్స్‌ప్రెస్ టైన్‌ను జహీరాబాద్ స్టేషన్‌లో ఆపడానికి చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైల్వే అభివృద్ధికి బడ్జెట్‌లో 5337 కోట్లు కేటాయించినట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయ కులు దేశ్‌పాండే, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శంషాబాద్ రాజు, వెంకట

వినతి పత్రం అందచేస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

చండికా దేవిగా దుర్గాదేవి

కొర్విపల్లిలోని ఆలయంలో

చిన్నశంకరంపేట,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధి కొర్విపల్లిలోని ఆలయంలో దుర్గాదేవి అమ్మవారు ఆదివారం చండికా దేవి అవతారంలోదర్శనమిచ్చారు.అంబాజీపేట,మదూర్, చిన్నశంకరంపేటలో మాలాధార భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.

చాముండేశ్వరిగా భక్తులకు దర్శనం

-కేతకిని దర్శించుకున్న జిల్లా అదనపు న్యాయమూర్తి జయంతి

ఝరాసంగం, సెప్టెంబరు 28, ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారిని చాముండేశ్వరి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి జిల్లా అదనపు సెషన్ న్యాయమూర్తి కె జయంతి హాజరుకాగా అలయ అర్చకులు సాదరంగా స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా న్యాయమూర్తి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేయడంతో పాటు ఆలయంలో కొనసాగుతున్న శరన్నవరాత్రి వేడుకల్లో పాల్గొని చాముండేశ్వరి దేవిగా పూజలు అందుకున్న అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

కేతకి ఆలయంలో చాముండేశ్వరిగా భక్తులకు దర్శనం

భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

మతోన్మాద శక్తులను ఓడించడమే భగత్‌సింగ్‌కు యువతరం అందించే నివాళి

సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేష్

హుస్నాబాద్ టౌన్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త: మతోన్మాద శక్తులను ఓడించడమే నేటి తరం యువత ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని సిపిఐ పార్టీ సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కోమటి సత్యనారాయణలు అన్నారు. ఆదివారం రోజున పట్టణంలోని అణభేరి సింగిరెడ్డిల అమరుల భవన్‌లో భగత్‌సింగ్ 118వ జయంతి వేడుకలు ఏఐవైఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ స్వతంత్ర్య ఉద్యమంలో భగత్‌సింగ్ నిర్వహించిన పాత్ర దేశాన్నే విస్మయపరిచిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు బిచ్చల శ్రీనివాస్, గణేష్, చరణ్, పార్టీ నాయకులు కుమారస్వామి, ఎల్లయ్య, రవి, సమ్మయ్య, పద్మ, తిరుపతి, వెంకన్న, బాలయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

అక్కన్నపేట, సెప్టెంబరు 28, ప్రభాతవార్త: మండలంలోని గౌరవెల్లి గ్రామానికి చెందిన మాచర్ల శ్రీనివాస్ అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. నిరుపేద కుటుంబానికి చెందిన మృతుడు శ్రీనివాస్‌కు భార్య ఇందిరతో పాటు ఒక కూతురు, కుమారుడు ఉండి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న గ్రామాని కి చెందిన ప్రముకులు, ఉద్యోగులు కలిసి ఆదివారం రోజున వారికి రూ 15 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో ఎవరు ఆపదలో ఉన్నా తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్థులు వెంకటస్వామి, పాండ్రాల మోహన్, కందుకూరి రమేష్, రాజ్, మధుతో పాటు తదితరులు ఉన్నారు.

రేబిస్ వ్యాధి రాకుండా కుక్కలకు వ్యాక్సినేషన్

కుక్కలకు రేబిస్ వ్యాధి రాకుండా వ్యాక్సినేషన్ వేస్తున్న దృశ్యం

గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త): ప్రపంచ రేబిస్ దినోత్సవంలో భాగంగా ఆదివారం వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ మరియు ఆనిమల్ హుస్బందరీ డిపార్ట్మెంట్ డాక్టర్ టి.రమేష్‌బాబు, గజ్వేల్ అదనపు సిఐ ముత్యంరాజుల ఆధ్వర్యంలో వీధి కుక్కలకు, పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి రాకుండా వ్యాక్సినేషన్ వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి రాకుండా వ్యాక్సినేషన్ వేయించాలని తెలిపారు. ఒకవేళ రేబిస్ వ్యాధి వచ్చినా దానికి చికిత్స లేదని, కావున అందరూ రేబిస్ వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

గుమ్మడిదల మండలంలో రిజర్వేషన్ల వారీగా ఎంపిటిసి సర్పంచి స్థానాలు

గుమ్మడిదల సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త):గుమ్మడిదల మండలం లో ఇటీవల తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎంపీటీసీ సర్పంచుల ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు చేస్తున్న సందర్భంగా గుమ్మడిదల మండలం ఎంపీడీవో కార్యాలయం, ఆర్డిఓ అన్ని రాజకీయ పార్టీల సమక్షంలో తీసిన డ్రా అనాధికారిక ప్రకటన ప్రకారం గుమ్మడిదల మండల గ్రామాల వారీగా సర్పంచ్, ఎంపీటీసీల రిజర్వేషన్స్ 2025

1. కొత్తపల్లి ఎంపిటిసి బీసీ జనరల్ సర్పంచి ఎస్సీ మహిళ
2.నల్లవల్లి ఎంపిటిసి బీసీ మహిళా సర్పంచ్ బీసీ మహిళ
3.అనంతరం ఎంపిటిసి ఎస్సీ సర్పంచ్ ఎస్సీ జనరల్
4.నాగిరెడ్డి గూడెం ఎంపిటిసి జనరల్ మహిళా సర్పంచ్ ఓసి మహిళ
5.కానుకుంట ఎంపిటిసి 1 జనరల్,2 జనరల్ మహిళ సర్పంచ్ బిసి జనరల్
6.రాంరెడ్డి బాయి ఎంపిటిసి జనరల్ సర్పంచ్ జనరల్
7.వీరారెడ్డి పల్లి సర్పంచ్ ఓసి మహిళా
8.మాంబపూర్ సర్పంచ్ బీసీ మహిళ కేటాయించినట్లు
తెలిసింది.ఇంకా ప్రభుత్వం ఆమోదం పొందాల్సి ఉంది.

ఆశలన్నీ ఆవిరి..

- అనుకున్నదొకటి అయ్యింది మరొకటి
- గిరిజనులకు అందివచ్చిన అవకాశం

టేక్మాల్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త: స్థానిక ఎన్నికలకు ప్రకటించిన రిజర్వేషన్లతో టేక్మాల్ మండల రాజకీయాల్లో కల చెదిరింది. నాయకులు అనుకున్నదొకటి అయ్యింది మరొకటి అంటూ రచ్చబండ ముచ్చట్లతో చర్చిస్తున్నారు. ప్రముఖ నాయకుల ఆశలన్నీ అడిఆశలయ్యాయి. గత పది ఏళ్లుయస్సీ రిజర్వేషన్ ఉంది. కాగా ఈ సారి తప్పకుండ రిజర్వేషన్లు అనుకులంగా వస్తాయన్నా ఆశలన్నీ ఒక్క సారిగా కుప్పకూలిపోయాయి. ఎలాగైనా ఈసారి ఎన్నికల బరిలో నిలబడి ఆ స్థానంలో కూర్చోవాలన్న పట్టుదలతో ఉన్న నాయకులకు ఆశలన్నీ ఆవిరిగానే మిగిలిపోయాయి. టేక్మాల్ మండల జడ్పీటీసీ ఎస్టీ జనరల్ కాగా, ఎంపిపి స్థానం కూడా ఎస్టీ జనరల్‌కు కేటాయించారు. దీంతో గిరిజనులకు ఒక్కసారిగా ఆవకాశం అందివచ్చింది. ఆశించిన నాయకుల్లోనటేక్మాల్ మండల రాజకీయ నాయకుల పరిస్థితి రాజకీయ మేధావుల పరిస్థితి అయోమయంలో పడింది. మెదక్ జెడ్పీ చైర్మన్ పదవిపై ఆశలు పెంచుకున్న పలువురు కాంగ్రెస్ నాయకులకు వారి సొంత ప్రాదేశిక స్థానాల్లో రిజర్వేషన్లు అనుకూలించలేదు. టేక్మాల్ జెడ్పిటిసి స్థానం ఎస్టీ జనరల్, టేక్మాల్ ఎంపీపీ స్థానం ఎస్టి జనరల్ కావడంతో.. రిజర్వేషన్ల నేపథ్యంలో నేతల జాతకాలు తారుమారయ్యాయి. అనాదిగా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన వారు, పదవులపై ఆశలు పెంచుకొని పార్టీలో చేరిన వారికి రిజర్వేషన్లు అనుకూలంగా రాకపోవడంతో మదన పడుతున్నారు. ఊహించని విధంగా రిజర్వేషన్లు కేటాయించడంతో ఒక్కసారిగా ఆశలన్నీ అడియాశలయ్యాయి. కాగా ఖచ్చితంగా పార్టీ ఎవరినైనా చైర్మన్ అభ్యర్థిగా భావిస్తే, అతడు తనకు అనుకూలమైన మరో స్థానం నుంచి పోటీ చేసే అవకాశం ఉంది. జెడ్పీ చైర్మన్ పదవి అందని ద్రాక్షగానే ఉంది. అప్పట్లో సదరు నాయకునికి వచ్చే ఎన్నికల్లో జెడ్పీ చైర్మన్ పదవి ఇస్తారన్న ప్రచారం జరిగింది. కాగా ప్రస్తుతం ప్రకటించిన రిజర్వేషన్లలో ఆయన సొంత జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం ఎస్టి జనరల్‌కు కేటాయించారు. అంచనాలు తలకిందులు కావడం కేవలం జెడ్పీటీసీ చైర్మన్ పదవే కాకుండా, ఎంపీపీ పదవులపై ఆశలు పెట్టుకున్న పలువురు నాయకులకు సొంత ప్రాదేశిక నియోజకవర్గాల్లో ప్రతికూల రిజర్వేషన్లు వచ్చాయి. ప్రస్తుత అధికార పార్టీ నాయకుడి పేరు కూడా చైర్మన్ రేసులో వినిపించింది. కాగా ఆయన సొంత ప్రాదేశిక నియోజకవర్గం ఎస్టీ జనరల్‌కు అలాట్ అయ్యింది. దీంతో ఆయా పార్టీల నాయకులు ఆశలన్ని ఆవిరయ్యాయి. టేక్మాల్ మండల రాజకీయాల్లోనకళ చెదిరింది. అనుకున్నది ఒక్కటి అయ్యిది మరొకటి అనుకుంటున్నారు.

మెదక్ మండల సర్పంచ్ ల రిజర్వేషన్లు

క్ర.సం.	మండలం	జడ్పీటీసీ	ఎంపీపీ
1	అవుసులపల్లి	ఎస్టీ మహిళ	ఎస్టీ మహిళ
2	చేగుంట	ఎస్టీ	ఎస్టీ
3	కూచారం(బిసి)	ఎస్టీ